# లకుమా దేవి

[ శ్రీ భావరాజు వేంకటకృష్ణరావుగారి కథను అనుసరించి "రజని" రచించిన సంగీతనాటిక ]

[రాజులతో స్నేహము కత్తిమీది సాము. ఏ నిమిషమున నే మగునో చెప్పలేము. "నీనాట్యమహిమ నిజముగ వేల్పు చేడియలగు ఊర్వశితిలోత్తమాదులను గూడ సిగ్గుపడ జేయుచున్నది దేవీ, లకుమాసుందరీ!" అని బహూకరించి తన ప్రేమ సామ్రాజ్య పీఠమున నధివసింప జేసిన వసంతరాయ బిరుదాన్వితుడు, కుమారగిరి వల్లభుడే ఈర్ష్యాపరవశులైన కుమతుల రహస్యవచనములకు చెవియొగ్గి ఆమె శీలమును సంశయించి, "నీవు నిర్దోషివని నిరూపించుకొనుటకై ఈ గోపుర శిఖరమునుండి నేల మీదికి దుముకవలయును" అని ఆజ్ఞయిడిన, అభిమానవతియైన లకుమ ఏమి చేయ గలదు! లకుమ తన సౌశీల్యమును నిరూపించినది ; కాని, హృదయేశ్వరుని అవిశ్వాస మును సహింపగలదా ? ]

—•—

బృందగానము :

హృదయమ్ముల మధురమ్ముగ
నుదయించెను ప్రణయశ్రుతు
లుదయించెను ...
ప్రణయ శ్రుతు లెగసి యెగసి
విశ్వమెల్లయెడల పరచుకొనియె
నెల్లయెడల పరచుకొనియె ... లోన
అణువణువున సొగసులూరి,
అద్భుతనాట్యాలు తీరి,
అతిలోకపు సౌందర్యము
అవ్యయమా ఆనందము—అణువణువున ఆనందము,
ఆనందము ఆనందము

... ... ...

ఏదో హా రాదుపద్రవమ్ము
గ్రహకూటము తారకాళిగతులు మారుసంక్షోభము
విశ్వవీధి హాహారవము
భగ్న హృదయ బాధాస్వరము.

... ... ...

విషాద మేఘాంబు పూరవికిర కేశపాశముతో
హృదయము చిదికిన ఏ సతి వదనమ్మో ఆకాశము
జగదరిష్టకారియైన ధూమకేతు వాలమో
ఛిన్నహృదయరక్తరాగ రంజితకరవాలమో

... ... ...

విభునిచేత శంకితయా విమల హృదయ ఆత్మఘాత
వినువారికి కనువారికి హృదులు కరగు ఆర్ద్రగాథ

[ కొండవీటిలో, సంగీత సాహిత్యములందునూ, నాట్యశాస్త్రమునందునూ వర్ణనాతీతమైన అభిమానము గల వసంతరాయ బిరుదాంకితుడగు కుమారగిరి ప్రభువు కొలువుకూటమున - వసంతోత్సవము. వాద్యఘోష ]

వందిమాగధ బృందం:

జయతు జయతు జయ రెడ్డివంశ ప్రదీపా
జయతు జయ దిగ్దిగంతకీర్తిప్రతాపా
జయతు మాణిక్యసింహాసనా ధీశ్వరా
జయతు ప్రతిదినసమారాధ్యలోకేశ్వరా
జయతు సర్వస్వదానధర్మపరాయణా
జయతు జయతు ఇమ్మడిగరుడనారాయణా.

... ... ...

కాటయవేమన : జయోస్తు, కుమారగిరి భూ
దయితా, మా భరతశాస్త్రతత్త్వవ్యాఖ్యల్
వయస్వినీ వసంతమధు
మయోల్లసితర్గన ర్తనములమాన్యములగుతన్

కుమారగిరి : నేమమె బావా, కాటయ
వేమా, ఇదమాసనమ్ము, విబుధవసంతా
రామము త్వదాగమనమున
వేమడుగుల శోభమించె విబుధవతంసా.



http://www.maganti.org/

కాటయ : కుమారగిరి భూపా, ఈ
సమాగతానేక విబుధ సత్కవి సభలో
సమానరహితి నర్తకి, ల
కుమాదేవి చైత్రనృత్యగోష్ఠిని కనుడీ.
లకుమ : ఇది వసంతరాజసభాభవనమ్మో
బృందం : వసంతోద్యాన వనమో
లకుమ : ఏదెసనో కోకో
ఏదెసనో కోకోయని ఒకకేకా
బృందం : దెస దెస కోకిల బాకా
లకుమ : బాకా వెనుకనె యెఱ్ఱని పచ్చని
స్త్రీలు : రంగుల చివురుపతాకా
పురుషులు : కలకల రంగుల చివురుపతాకా
లకుమ : ఆ దెస ఈ దెస క్రమ్మెను ధిమ్మని
స్త్రీలు: తుమ్మెద ఝుంకృతి దుందుభి
పురుషులు : ఝుమ్మని తుమ్మెద హుంకృతి
దుందుభి
స్త్రీలు : తెమ్మెర ! తెమ్మెర !
పురుషులు : ఏమనె తెమ్మెర ?
స్త్రీలు : విడెను మంచుతెర !
పురుషులు : వచ్చె వచ్చెను వసంతుడని !
స్త్రీలు : అందులకా యీ యుత్సవము
పురుషులు : అందపు తియ్యని కలవరము
స్త్రీలు : ఇది వసంతరాజ శుభోదయమా
పురుషులు : నవ వసంత ఋతురాజోదయమా.
లకుమ : నిత్య వసంతా, నవ్య వసంతా
నిత్య స్వాగతమోయి ప్రభూ ||నిత్య||
నిత్యయౌవనా, ప్రణయార్ద్రావన
నిస్తులకీర్తి ధవళితాశాంతా ||నిత్య||
తరుణీ ప్రణయారామ మనోహర
తరుణ వసంతుడ వీవె ప్రభూ ||నిత్య||
హృదయ కుసుమమును పదముల నుంతును
కరుణాదృష్టిని కాంచు ప్రభూ ||నిత్య||
వరముగా నిమ్ము పావనము, నీదు
మధువనమునందు జీవనము...నిత్యవసంతా.
జనబృందం : సాధు సాధు లకుమాదేవీ
సాధు సాధు లకు మాదేవీ
సుకుమార నృత్య సౌందర్య భావ
సంధాయినీ, అమరగాయనీ
అపరూపకల్పనా మాధురీఝరీ
అసమాన నాట్యలహరీ ... సాధు సాధు.
కుమారగిరి : బావా, కాటయవేమచ
మూవల్లభ, మహిత భరతముని వాక్యలకున్
మీవ్యాఖ్య వెలుగు దివ్వియ,
మీ వ్యాఖ్యకు లకుమనాట్యమే వెలుగుసుడీ.
కాటయవేమ : అలవసంతనృత్య మానందముగ జేసి
లకుమ సకలనయనలక్ష్మి యయ్యె
అల వసంతనృపతి కంకితమై నిత్య
యశము నందు మాదు వ్యాఖ్య జగతి.
కథాకథనబృందగానం :
ఆసుందరాంగాల, ఆ కృపాపాంగాల
నాట్యాల మురిపించిన మిటారి లకుమ
ఆ భ్రూవిభంగాల, వేణీతరంగాల
వలపంత హింసించిన కటారి లకుమ
సుకుమారుడు కుమారగిరి కోమలహృదం బుధిని
పొంగి పొరలించు శశిరేఖ లకుమ
ప్రేమాళువు వసంత భూపాలహృదనంతసా
మ్రాజ్యమ్ము నేలు దేవేరి లకుమ.

క వి

జయతి మహిమాలోకాతీతః కుమారగిరిప్రభోః
స్సదసి లకుమాదేవీ యస్య ప్రియా సదృశీప్రియా
నవ మభినయం నాట్యార్థానాం తనోతిసహస్రధా
వితరతి హలానర్ఘా నర్ఘి ప్రజాయసహస్రశః||

## రెండవ రంగము

[ప్రదేశము: వసంతోద్యానవనము]

కుమార : హృదయేశ్వరి, ఏమనిపాడెను కోయిల,
ఏ మేమని ?
లకుమ : హృదయేశ్వర, మధువని మరల పిలుచు
నామనివీవని
కుమార : నన్నామని అనెనా, అనలేదా నిన్నేమని?
లకుమ: రాజామని యగుచో, రాణీవనరమయేయనె
కుమార : కో కో యని ఆ కోయిల ఏకాన్క
లందుకో యనె ?
లకుమ : వలపు తేనియలు, పరువపు ఫలములందుకో
యనె.



http://www.maganti.org/

కుమార : ఓ వనరమ,
లకుమ : ఓవసంత.
ఇద్దరు : హాయిగ నేలుదుము వసంతారామము జగతి
ప్రణయ శాసనమ్ము ప్రణయ సామ్రాజ్యము
మనది.

కథాకథనబృందం

చిత్రసాహిత్యాంగణముగా
నాట్యగీతా మండపముగా
ఆవసంతావనీశుడు లకుమా సఖీ
ప్రేమాలయముగా
కట్టించె గృహరాజ సౌధమ్ము
యుగయుగమ్ముల ప్రణయబంధమ్ము.

## మూడో రంగము

[ప్రదేశము: అంతఃపురము ]
[అంతఃపురంలో వదంతి బృందం:]

"ఇదిగో - ఓహోయ్" "ఇదిగో, ఇదిగో
ఓహోయ్"
"విన్నావా యీ మాట?"-" అన్నట్టే మాటే
మాట?"
"ఆమాటనకూడదుగాని - అబ్బ, తలిస్తే దుర్భ
రము"
"ఊరూ పేరూ లేని నర్తకికి";-"ఉష్-ఉష్-"
"ఉష్షూ లేదూ, గిష్షూ లేదు, - ఊలుకెందుకు
ఉన్నమాటలకే"
"నే సహించలేన్" - "నే సహించలేన్"
"నే సహించలేన్, సహించలేన్"
"ఊరూ పేరూ లేని నర్తకికి - ఉన్నట్టుండగ
అందలమా?"
"వదంతి వేద్దాము-రాజు మనస్సు విరుద్దాము"
"ఇదుగో ఓహోయ్ ఇదుగో ఇదుగో
ఓహోయ్"
"విన్నావా యీమాట""అన్నట్టేమాటేమాట"
"రాజు కంటిలో కారమా?" "లకుమా దేవికి
ప్రియు లెందరు?"-"ఆ!"
"ఇద్దరు ముగ్గురు - ఇద్దరు ముగ్గురు "-"నమ్మిన
రాజుకె ద్రోహమా"

రాజు : (ఆగ్రహంతో ప్రవేశించి)
"ద్రోహమా" "ద్రోహమా"........
ద్రోహమా, క్షమింపము, నాట్య
మోహినీ, స
రస్వతీదేవి యవతార రమ్యమూర్తి
వేమొయనిపించి, వలపించి, హృదయరాజ్య
పదమధిష్టించు నీవే యపాత్రిమగుదో,
ఈ లకుమాగిమణి నడత
మాదు హృదికి తీరని వెత,
కాటయవేమా, ఇది మీ
కానుక యేనా? ఇదియే
పాటి నర్తకియో, యెంత
కుటిలబుద్ధి-కుమతి, ద్రోహి,
కాటయ : ఓవసంత భూజానీ,
ఓరిమి, ఓరిమి, ఓరిమి,
అంతటి ప్రణయాస్పదకే
అంతటి వినయగుణ వతికె
ఇంతది యపవాదు నే నో
కించుకయును నమ్మజాల
ఓవసంత భూజానీ
ఓరిమి, ఓరిమి, ఓరిమి.
రాజు : అపవాదకళంకిత దెస
కు పోయి చూడమికచాలు కుహనాప్రేమల్
అపూర్వ నర్తనలు, చాలు
విపరీతానుభవ వృథావేశ పరతలాన్.

బృందగీతి :

కళాసరస్వతి కాలియందియలు
ఘల్లున మ్రోగనివాయె
కలస్వనమ్ముల వీణాగళములు
తంతులు పలుకనివాయె
గృహరాజ సౌధమున దీపకతే
వెలుగులు మానినవాయె

## నాలుగో రంగము

[గృహరాజసౌధమున ఏకాకినిర్యైన లకుమ. ]

లకుమ : నీపాదములు తాకు ఆపావన
రజఃకణాలె నా సుమశయ్యాగాదె నాథ
ఏ తలయెలాగుత్తెనో గాని, నీలాప



http://www.maganti.org/

నింద నా ప్రభువుకే దహించు నాథ,
నీ దివ్య సన్నిధియే లేక నా నింద
చేసితి బాపుకొనేర్తు నాథ.
వందిమాగధులు : జయ జయ కర్పూర వసంతా
జయ వీరభోగ విజితానంతా
జయ కుమారగిరి వసంతరాయా
జయ కవిపండిత నిత్యధ్యేయా
లకుమ : ద్రోహి కాని దాసురాలిపైన
ఏ విధాన నాగ్రహమ్ము ప్రభూ
ఎంత కఠిన శిక్ష వైచినారో
ఇంత కరుణ జూప వచ్చినారో
కుమారగిరి : లకుమా, లెమ్ము, పరీక్షిం
పకయే నిను స్వీకరింప మా కొప్పదుగా
సకల ప్రజ కకలంకత
ప్రకటించు పరీక్ష కాగి పడయుము మమ్మున్.
గృహరాజ సౌధంపు
గోపురపు శిఖరమ్ము
కొసనుండి దుమికెదవ లకుమా
భువిపైకి - దుమికి తలపూవాడకయె నిల్తువేని
కలుసంతయేని అలసత పొందవేని,
నా ప్రేమకీవు పాత్రమవౌదు లకుమా.
లకుమ : నా మధురాశయములు పూజనములు నిజ
మైతే, నిజమైతే,
నా గురుసేవలు, కళాతపస్సులు నిజమైతే,
నిజమైతే,
గృహరాజ సౌధ గోపురము,
భూమాత కౌగిలియు నొకటైతే
నా ప్రభుని ప్రేమ నాదౌను,
[గోపుర శిఖరమునుంచి లకుమ భూమిపైకి
దుముకుటను సూచించు వాద్యసంగీతధ్వనులు]
బృందగీతి :
గృహరాజ సౌధవలభినుండి దుమికెను దుమికెను
రాలెడు చివురాకో,
తళ తళ మెరయు పవన బాణో
పెనుగాలి యలలు తొణికిల్లి పరచు
సుడిగుండములను తిరుగుచు
గిర గిర తిరుగుచు గిర గిర తిరుగుచు !!-
హరివిల్లువోలె తెరలించు వెలుగు
గొడుగుగా విరిసె పావడా !!-
వెలుగు గొడుగు పావడా
గాలితెరలపై తేలియాడగా !!-
భూమిపై రాలిన చివురాకో,
బృందగానము : సాధు సాధు లకుమాదేవీ,
సాధు సాధు లకుమా దేవీ
సాధు సాధు అకలంక చరిత్రీ
సాధు సుకుమార గాత్రీ.
కుమార : లకుమా, మదీయ ప్రేయసి
అకలంక చరిత్ర, బహుజనారాధ్యవు ని
న్న కారణమ్ముగను బరీ
క్షకు పిల్చితి, నాదు తప్పు సైరింపగదే
రమ్ము ప్రేయసీ, నాదు అర్ధాంగలక్ష్మీ.
లకుమ : దాసిని దరజేరకుడు ప్రభూ
ప్రజావాక్యమే కర్తవ్యముగా
పాలించే ధర్మప్రభువే
విశ్వసింపరుగ మీ ప్రేయసినే,
విశ్వసింతురు వదంతులనే ||
ఈ హృదయమ్మున రగిలే
ఆ యవమానాగ్నులనే
ఈ చిరుబాకున చల్లార్పుదునో
(మొలనున్న బాకుతో పొడుచుకొని,
భూమిపై ఒరిగిపోవును.)
రాజు : గతించితే లకుమా
అవమాన ఖిన్న సుకుమార
హృదయ లకుమా, లకుమా
ఈ భూమినింక నా వసంత
వైభవము లేనీ,
లకుమా వినర్తనము లేనీ,
బృందగీతి :
విభునిచేత శంకితయౌ విమలహృదయ ఆత్మఘాత
వినువారికి కనువారికి
హృదులు కరగు ఆర్ద్ర గాథ.
*

[ ప్రచురణ ఆల్ ఇండియా రేడియోవారి అనుమతిని ]



http://www.maganti.org/

Source: Press Academy Website, Pratibha Patrika, Muktyala Sanchika

**Disclaimer:** This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation.

Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan